https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 6

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం / అక్టోబర్ 12 / 2022

https://vijayamdaily.com






### మునుగోడులో మంత్రి పువ్వాడ

## ప్రచారజోరు

- భారీగా తరలొచ్చిన టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం శ్రేణులు
- కదం తొక్కిన గులాబీ, ఎర్రదండు
- బోనాలు, కోలాటాలతో మహిళల సందడి
- డోలు వాయిద్యాలు, డప్పులు నృత్యాలతో కోలాహలం

**(ఖమ్మం ప్రతినిధి -విజయంన్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ దమ్మున్న నాయకుడు.. అందుకే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బీజేపీ 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా ఈ పథకాలు ఇచ్చే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి చౌటుప్పల్ కోరితకల్ గ్రామంలో అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆయన పర్యటించారు. గులాబీ, ఎర్రజెండాల రెపరెపల నడుమ ప్రచారం కన్నుల పండుగగా సాగింది. మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని చేతిలో జెండాలు పట్టుకుని ర్యాలీలో అగ్రభాగాన ముందుకు సాగారు. కోలాటాలతో మహిళలు సందడి చేశారు. ఇక డోలు కళాకారుల నృత్యాలు, డప్పుల చప్పులతో ఊర్లు మార్మోగాయి. గ్రామ కూడలిలో జరిగిన ప్రచార సభలోనూ పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వాగతం పలికారు.

- మిగతా 2లో



## ఇసుక దందాలో

# రారాజు

- ఇసుక దందాలో రారాజు...
- నిబంధనలకు నీళ్లు...
- యథేచ్ఛగా జీరో దందా...
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గాండి...
- కాంట్రాక్టర్ల పాలవుతున్న కోట్లు...
- చెక్ పోస్ట్ అధికారులకు మామూళ్లు..?
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న టిఎస్ఎండిసి అధికారులు..?

**మణుగూరు అక్టోబర్ 10 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇసుక మేటలను తొలగించేందుకు గిరిజన సొసైటీలకు అనుమతులు ఇచ్చింది. ఏజెన్సీలోని సొసైటీ సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు బడా కాంట్రాక్టర్లు అధికార పార్టీ అండదండలతో రాజ్యమేలుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కాంట్రాక్టర్లు స్థానిక ఎమ్మెల్యేలు మంత్రుల పేర్లు చెబుతూ ఇసుక దందాను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న ఇసుక దందాపై ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అంతా నా ఇష్టం

- మిగతా 2లో

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపినపాక నియోజకవర్గంలోని ఏజెన్సీ ఇసుకర్యాంపుల్లో అక్రమ ఇసుక దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. బినామీ సొసైటీ పేర్లతో ఇసుక ర్యాంపులను దక్కించుకున్న గుత్తేదారులు రారాజులుగా మారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని నిబంధనలను పాతరేసి అడ్డదారుల్లో లక్షల గడిస్తున్నారు. ఈ అక్రమ దందాని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మంత్రుల పేర్లు చెబుతూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మిన్నకుండటంపై సర్వత్రా విమర్శలు వినపడుతున్నాయి. పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న ఈ అక్రమ ఇసుక దందాపై "విజయం పత్రిక" అందిస్తున్న ప్రత్యేక కథనం...**

- నాలుగు రోడ్లు, నాలుగు పొంటేన్లు పెడితే అభివృద్ధి జరిగినట్లేనా..?
- కాంగ్రెస్ కార్పోరేటర్లకు నిధులు కేటాయించడం లేదేందుకు..?
- కాంగ్రెస్ కార్పోరేషన్లో అన్యాయం జరుగుతోంది.. జనం తిరగబడతారు
- రాహుల్ గాంధీ దేశ్ కి నేత.. కేసీఆర్ క్వార్టర్‌కి నేత
- కులమతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తున్న బీజేపీని తరిమికొట్టండి
- భారత్ జోడో యాత్ర సభలో పీసీసీ సభ్యుడు, నగరకమిటీ అధ్యక్షుడు ఎండీ.జావిద్
- రెండవ రోజు కొనసాగిన భారత్ జోడో గ్రామయాత్ర
- అడుగడుగునా నిరాజనాలు పలికిన జనం



### ఖమ్మం నగరాభివృద్ధి

## ఎక్కడుంది..?

**ఖమ్మం, అక్టోబర్ 11(విజయం న్యూస్):** ఖమ్మం నగరం అభివృద్ధిలో దూసుకపోతుందని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ నేతలకు నగరంలో ప్రజల సమస్యలు కనిపించడం లేదని, ఎక్కడ అభివృద్ధి జరిగిందో ప్రజల్లోకి వస్తే తెలుస్తుందని పీసీసీ మెంబర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ తెలిపారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రకు

- మిగతా 2లో



### దీపావళి టపాసుల దుకాణాల అనుమతి కోసం

## దరఖాస్తు చేసుకోవాలి

- పోలీస్ కమిషనర్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 11(విజయం న్యూస్):** ఖమ్మం జిల్లాలో టపాసులు దుకాణాలు పెట్టుకోదల చిన వ్యాపారులు ఈనెల 15వ తేది సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబం ధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొ న్నారు. పోలీస్, నగర పాలక,

- మిగతా 3లో

# ఖమ్మం నగరాభివృద్ధి ఎక్కడుంది..?

(మొదటి పేజీ తరువాయి)

సంఘీభావంగా ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలంలో జింకలతండా నుంచి ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జావిద్ ఆధ్వర్యంలో ప్రారంభించిన భారత్ జోడో గ్రామయాత్ర కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. ఖమ్మం నగరంలోని 2వ డివిజన్‌లో ఈ యాత్ర కొనసాగింది. ఈ గ్రామ యాత్రను ఖమ్మం జిల్లా మహిళలు అడుగడుగున హారతులిస్తూ స్వాగతం పలికారు. గ్రామ యాత్ర అడుగడుగున నీరాజనాల పలుకుతుండగా,




కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని సుమారు 60ఏళ్ల పాటు పాలించిన గాంధీ కుటుంబంలో జన్మించిన రాహుల్ గాంధీ చాలా సామాన్యుడిగా, దేశ ప్రజల క్షేమం కోసం, దేశ ప్రజలను బీజేపీ నేతల భారీ నుంచి రక్షించేందుకు భారత్ జోడో పాదయాత్ర చేపట్టారని, ఆ యాత్రకు సంఘీభావంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 150 రోజుల పాటు భారత్ జోడో గ్రామయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశ సంపదను ఇష్టానుసారంగా కొల్లగొడుతున్న బీజేపీ నాయకుల అరాచకాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని, ప్రశ్నించేవారిపై ఐటీ దాడులు అంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. సాక్ష్యాత్తు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఐటీ, ఈడీ దాడులంటూ భయాందోళనకు గురిచేస్తూ వారి పరిపాలన చేసుకోకుండా చేస్తూ ఎమ్మెల్యేలను కోట్లు కుమ్మరించి కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూలగొడుతున్నారని ఆరోపించారు. 60ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బీజేపీ చేస్తున్నట్లుగా ఆనాడు చేసి ఉంటే బీజేపీ పార్టీ కూకటవేళ్లతో తొలిగించేదని, అడ్రస్ లేకుండా పోయేదని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం, దేశ ప్రగతి కోసం ఏర్పాటైన పార్టీ అని, అలాంటి పిచ్చితప్పులు చేయకపోవడం వల్లనే నేడు బీజేపీ ఉనికి చాటుకుందన్నారు. రాహుల్ గాంధీని బీజేపీ నాయకులు విమ్మర్శలు చేయడం చూస్తే నవ్వోస్తుందన్నారు. రాహుల్ గాంధీ రెండు సార్లు ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్నాడని, ఏఐసీసీ అధ్యక్షుడి పదవని త్యాగం చేసి గాంధీయేతర కుటుంబానికి ఇస్తున్నాడంటే ఎంత త్యాగం ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో ఎంత సామాన్యుడిగా వ్యవహరిస్తున్నారో, ఎంత క్రమశిక్షణ కనిపిస్తుందో ప్రజలందరు చూస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బయట కాలు పెడితే కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని మోడీకి, రాహుల్ గాంధీకి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. ప్రజలందరు ఎవరు ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటున్నారో ఆలోచించి నిర్ణయించుకోవాలని కోరారు.

### ఖమ్మంలో అభివృద్ధి ఎక్కడ

ఖమ్మం నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ ఉందో బీఆర్ఎస్ నేతలు చూపిస్తారా..? అని జావిద్ ప్రశ్నించారు. నాలుగు రోడ్లు, నాలుగు పౌంటేన్లు, మమత కాలేజి చుట్టు నాలుగు లైన్ల రోడ్లు, మంత్రి ఇంటికి పోయేందుకు సెంట్రల్ లైటింగ్, మమత కాలేజీ వద్ద లకారం పార్కు దాని చుట్టు అభివృద్ధి తప్ప ఖమ్మం నగరాభివద్ధి ఎక్కడైనా కనిపిస్తుందా..? అని ప్రశ్నించారు. నేటికి ఎంతో మంది మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డబ్బులు వచ్చే కాంట్రాక్టు పనులు విషయంలో మంత్రి పువ్వాడ చూపించే ఇంట్రస్టు ప్రజలపై, ప్రజలు తిరిగే వీధులపై చూపించాలని ప్రశ్నించారు. ఖమ్మం నగరం చుట్టు అవినీతి కుప్పలాగా పెరిగిపోతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ అవినీతి భరతం పడతామని అన్నారు.

### ప్రతిపక్ష కార్పోరేటర్లపై చిన్నచూపు

ఖమ్మం కార్పోరేషన్ లో ప్రతిపక్ష కార్పోరేటర్లపై అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్పోరేటర్లు, మేయర్ చాలా చిన్నచూపు చూస్తున్నారని, మేము తప్ప మేరేవ్వరు ఇక్కడ పని చేయొద్దన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎండీ.జావిద్ ఆరోపించారు. కాంగ్రెస్ కార్పోరేటర్లకు నిధులు కేటాయించడం లేదని, పనులు కేటాయింపు జరగడం లేదని, అడపాదపడా నిధులు వచ్చిన ఆ నిధులను కార్పోరేటర్లను కాదని వాళ్ల పార్టీ కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ విషయంపై అనేసార్లు మేయర్ ను, కమీషనర్ ను





కలెక్టర్ ను కలిసి వినతి చేశామని, ఇంకా వాళ్ల పద్దతి మారకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేసి సాధించుకుంటామని అన్నారు. ఖమ్మం నగర కార్పోరేషన్ నిధుల విషయంలో మంత్రి జోక్యం చేసుకోవడం బాధాకరమన్నారు. ఆయన చెప్పిన వారికి నిధులు మంజూరు చేస్తున్నారని, అది సమానాత్వమా.?అని ప్రశ్నించారు. ప్రజలు ఓట్లేస్తే గెలిచిన ప్రజాప్రతినిధుల పట్ల చిన్నచూపు తగదని పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ కార్పోరేటర్ల ఉన్న ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

### అడుగడుగున నిరాజనం

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు,లకావత్ సైదులు, పల్లెబోయిన చంద్రం, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కరుణాకర్ రెడ్డి, కొట్టెముక్కల నాగేశ్వరావు, బాలాజీ నాయక్, కిలారు రమణ, ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప, ఖమ్మం జిల్లా మహిళా సెక్రెటరీ ఏలూరి రజిని, కావ్య,లాల్ బి, రవి, కరుణాకర్ రెడ్డి, శంకర్ నాయక్, శ్రీశైలం యాదవ్, శంకర్,గౌస్, స్వరూప, రజయ, రెంటాల ప్రసాద్, నర్సింహారావు, కృష్ణ, అంతోటి శివ, తేలపట్ల శ్రీను, కాలువ నర్సింహారావు, శీలం శ్రీను, బోయిన సురేష్, చెల్లా రాంబాబు, బెంగాల్ ఉపేందర్, గుడిపల్లి గోపి, మల్లేశం, తదితరులు హాజరయ్యారు.

## మునుగోడులో మంత్రి పువ్వాడ

# ప్రచారజోరు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రి అన్నారు. 57 సంవత్సరాలు నిండిన పేదలందరికీ ఆసరా పింఛన్ అందిస్తున్నారని తెలిపారు. గతంలో 3.6లక్షల మందికి పింఛన్లు ఇవ్వగా.. ఇప్పుడు మరో 10లక్షలు అదనంగా పెంచినట్లు చెప్పారు.

తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అందుకే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. దళితులకు రూ.10లక్షల ఆర్థిక సాయం అందించి వారు 40 రకాల వ్యాపారాలు చేసుకునేలా అవకాశం ఇచ్చారన్నారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.22వేల కాంట్రాక్టులకు అమ్ముడు పోయాడని, బీజేపీకి ఓటేస్తే వ్యవసాయ మోటార్లకు మీటర్లు వస్తాయని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు. ఇక ఉప ఎన్నిక ఎందుకు వచ్చింది? దాని వెనక బీజేపీ కుట్రలు ఏంటీ? రాజగోపాల్‌రెడ్డికి రూ.18వేల కోట్ల కాంట్రాక్టు ఎలా వచ్చింది? మోదీ, అమిత్‌షాకు ఎందుకు తెలంగాణపై కోపం? బీజేపీ నిజ స్వరూపం ఏంటీ? ఇలాంటి విషయాలపై ప్రచారంలో నేతల ప్రసంగాలను ప్రజలు ఆసక్తిగా ఆలకించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే తెలంగాణ ప్రజలకు ఎలాంటి ముప్పు పొంచి ఉంది అన్న విషయాలపై నేతలు చెప్పిన మాటలు ఆలోచనలో పడేలా కనిపించాయి.



# ఇసుక దందాలో రారాజు

(మొదటి పేజీ తరువాయి)

అంటూ.. అడ్డదారిలో కోట్లు గడిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి.. జీరో దందాకు పాల్పడుతూ లక్షల కూడబెట్టుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. మణుగూరు సబ్ డివిజన్లోని అనంతరం, పద్మ గూడెం, సాంబాయిగూడెం, జానంపేట, సర్గిత్ర్ పల్లి, బూర్గంపాడు, అశ్వాపురం, కరకగూడెం, తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపుల్లో నిబంధనలను తుంగలో తొక్కి వారు ఆడిందే ఆట పాడిందే పాటగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి సమయాల్లో ఇసుక జీరో లోడులు యథేచ్ఛగా తరలిపోతున్న స్థానిక అధికారులకు ఏమాత్రం పట్టడం లేదు ఇది ఇలా ఉంటే ఆర్టిఏ చెక్ పోస్ట్ అధికారులు సైతం పట్టించుకోకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. వందలాది ఇసుక జీరో వాహనాలు తరలి వెళ్ళిపోతున్న చెక్పోస్ట్ అధికారులు మాత్రం అప్పుడప్పుడు మూడు నాలుగు బండ్లపై కేసులు నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఇది ఎలా సాధ్యం అన్న ప్రశ్నలు సర్వత్రా ఉత్పన్నమవుతున్నాయి చెక్ పోస్ట్ అధికారులు సైతం ఇసుక కాంట్రాక్టర్లు ఇచ్చే





బూర్గంపాడు చెక్పోస్ట్ వద్ద అధికారులు పట్టుకున్న కాగితాలు లేని ఇసుక లారీలు

మామూళ్లకు లొంగిపోతున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కంచె చేనును మేసిన చందంగా ప్రభుత్వ ఆదాయాన్ని రక్షించాల్సిన అధికారుల సైతం ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే అక్రమార్కులకు సహకరిస్తున్నారనే విమర్శలు గుప్పు మంటున్నాయి. ఈ అక్రమ ఇసుక దందాపై జిల్లా కలెక్టర్. అలాగే టి ఎస్ ఎం డి సి ఉన్నతాధికారులు మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న వ్యాఖ్యానాలు నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

VTV Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.



విజయం టివి తెలుగు న్యూస్ చానల్





# మణుగూరు అగ్నిమాపక కేంద్రం దుస్థితి...



- మురికి కూపంగా మారిన మణుగూరు అగ్నిమాపక కేంద్రం.
- పట్టించుకోని పంచాయతీ సిబ్బంది.
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పెడచెవిన పెడుతున్న ప్రభుత్వ అధికారులు.

**మణుగూరు అక్టోబర్ 11 (విజయం న్యూస్):** పినపాక నియోకవర్గ స్థాయిలో ఎక్కడ ఏ విపత్తు సంభవించిన ఇక్కడ నుండే అగ్నిమాపక శకటం కదలాలి, కానీ ఇక్కడ బండి బయటకు వచ్చే పరిస్థితి లేదు.ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి ఆ ప్రాంతం అంతా బురదమయంగా మారింది. ఇండ్ల లోని మురికి నీరు అగ్నిమాపక కేంద్రం లోకి వచ్చి నిల్వ వుంటుంది.డ్రైనేజీ వ్యవస్థ లేదు. సిబ్బంది దుర్గంధం వెదజల్లుతున్న విధులు చేయక తప్పడం లేదు.కార్యాలయం చుట్టూ మూడు వైపులా నీరు నిలిచి దోమల వ్యాప్తి చెంది సిబ్బంది మరియు ఆ ప్రాంత వాసులు జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురిజాల గోపి, ఉపాధ్యక్షుడు పులిపాటి పాపారావు, ఎస్ టి సెల్ అధ్యక్షుడు కొమరం రామ్మూర్తి,ఉపాధ్యక్షుడు కొడెమ్. సాంబశివరావు మండల ఇంఛార్జి ఎండి షరీఫ్,సెక్రటరీ కొమరం సైదులు, కుంజా రమేష్ కార్యకర్త లు పాల్గొన్నారు.

## దీపావళి టపాసుల దుకాణాల అనుమతి కోసం

# దరఖాస్తు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారు లతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

ధరఖాస్తుతో పాటు ఏఈ-5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్, చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్, ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలి. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

### పోలీస్ కోపరేటివ్ సొసైటీ లోన్ పరిమితి ఐదు లక్షలకు పెంపు : పోలీస్ కమిషనర్

సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు గతంలో పోలీస్ కోపరేటివ్ సొసైటీ నుండి తీసుకునే మూడు లక్షల లోను పరిమితిని 5 లక్షల వరకు పెంచడం జరిగిందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఈరోజు పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ తమ సభ్యులతో కలసి పోలీస్ కమిషనర్ కార్యాలయం పోలీస్ కమిషనర్ గారిని కలిసి దీపావళి కానుకగా కోపరేటివ్ సొసైటీ లోను పరిమితి పెంచాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ కుటుంబ సభ్యుల అత్యవసర చికిత్స కోసం వెంటనే నగదు పొందే వెసులుబాటు, చదువులకు, ఆడపిల్ల వివాహం కోసం కూడా లోన్ వెంటనే పొందవచ్చని తెలిపారు. సొసైటీలో లోన్ తీసుకుని, దుబారా చేసి కుటుంబాలను ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ జానిమియా, చక్రకళధర్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో 12 నుండి సదరం క్యాంపులు

**కల్లూరు అక్టోబర్ 11(విజయం న్యూస్):** ఖమ్మం నగరంలో ఈ నెల12, నుండి 27 డిసెంబర్ వరకు శారీరక వైకల్యం,దృష్టి లోపం, వినికిడి(చెవిటి,మూగ), మానసిక వికలాంగ త్వం,మానసిక రుగ్మత, దివ్యాంగుల నిర్ధారణ పరీక్షలు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ బి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు వారి సౌలభ్యం ప్రకారం మీ సేవా సెంటర్లో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.

# ఘనంగా బాలిక దినోత్సవం

- రోటరీ క్లబ్ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శానిటరీ,నాప్కిన్స్ పంపిణీ

**బూర్గంపహాడ్, అక్టోబర్ 11(విజయం న్యూస్):** రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మంగళవారం యం.పి బంజర ప్రభుత్వ బాలికల పాఠశాల లో డా.టి. విజయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఐటీసీ, డా. స్పందన మెడికల్ ఆఫీసర్ పీహెచ్ బంజర, డా.అమృత మెడికల్ ఆఫీసర్ ఐటీసీ, పాల్గోని 8,9,10 తరగతి గల బాలికలకు ఆరోగ్యం, పరిశుభ్రత పై అవగాహన కల్పించి బాలికలకు ఉచిత శానిటరీ నాప్కిన్స్ అందచేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్




అధ్యక్షులు టీ. యస్. భాస్కర్ రావు,రోటరీ క్లబ్ కార్యదర్శి టి. విజయ్ కుమార్ బంజర ప్రభుత్వ పాఠశాల కరస్పాండెట్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడిగా బావుసింగ్



**ఏన్కూరు, అక్టోబర్ 11(విజయం న్యూస్):** సమాచార హక్కు రక్షణ చట్టం ఏన్కూర్ మండల అధ్యక్షుడిగా గార్లఒడ్డు గ్రామానికి చెందిన గుగులోతు బావుసింగ్ నియమితు లయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ఆయనకు నియామక ఉత్తర్వులును మండలంలో జరిగే సమాచార హక్కు రక్షణ చట్టం సమావేశంలో ఇవ్వనున్నారు. మండల అధ్యక్ష పదవి తనకు ఇవ్వడం పట్ల రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






# కేసీఆర్ నేతృత్వంలో పల్లె ప్రగతి అద్భుతం

- అవార్డులే ఇందుకు నిదర్శనం.
- సీఎం కేసీఆర్ నిరంతర శ్రమ వల్లనే గ్రామ స్వరాజ్యం
- 'ఉత్తమ గ్రామ సర్పంచ్ ఇంజం శేషగిరిరావును సన్మానించి, అభినందించిన టీఆర్ ఎస్ ( బీఆర్ఎస్ ) లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, అక్టోబర్ 11:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సమగ్ర గ్రామీణ విధాన సంస్కరణల ఫలితంగా తెలంగాణ పల్లెల ముఖ చిత్రమే అబ్బురపర్చే విధంగా మారిపోయిందని టీఆర్ ఎస్ ( బీఆర్ఎస్ ) లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న ఏన్కూరు మండలం నూకలంపాడు గ్రామ సర్పంచ్ ఇంజం శేషగిరిరావును మంగళవారం ఖమ్మంలోని స్వగృహంలో ఎంపీ నామ, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు తో కలసి శాలువతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ గాంధీజీ కన్న కలలను నిజం చేస్తూ సీఎం కేసీఆర్ నిర్దేశకత్వంలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణల ఫలితంగా నేడు తెలంగాణ పల్లెలు అభివృద్ధిలో పయనిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సీఎం నిరంతర శ్రమ, దార్శనికత వల్ల తెలంగాణ పల్లెలు అన్ని రంగాల్లో అపూర్వమైన పురోగతితో పూర్వ వైభోవాన్ని సాధిస్తూ ప్రగతిపథంలో పయనిస్తున్నాయన్నారు.

సుపరిపాలన, ఆరోగ్యకరమైన వాతావరణం, స్వయం సమృద్ధి, మౌళిక సదుపాయాలు, పచ్చదనం, పరిశుభ్రత, సామాజిక భద్రత, నీరు సమృద్ధితో తెలంగాణ పల్లెలు పురోగతిలో ముందుకు పోతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సమగ్ర గ్రామీణ విధానం వల్లనే నేడు తెలంగాణ పల్లెలు దేశంలోనే తమ సత్తా చాటుతూ అవార్డులు పంట పండిస్తున్నాయని అన్నారు. గ్రామీణ వికాసానికి కేసీఆర్ తీసుకున్న సమగ్ర గ్రామీణ విధానం ఎంతో గర్వకారణమని అన్నారు. స్థానిక సంస్థల బలోపేతంలో భాగంగా తీసుకొచ్చిన ఈ విధానం వల్ల గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు ఎంతో అద్భుతంగా పెరిగాయని స్పష్టం



చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న పల్లె ప్రగతి కార్యక్రమం వల్లనే ఇదంతా సాధ్యమైందన్నారు. ఇందుకు నిదర్శనమే కేంద్రం ప్రకటించిన అవార్డులు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అవిరళ కృషి వల్ల చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం వల్ల నేడు గ్రామాల రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. గ్రామాల ప్రగతి వేదికగా పల్లె ప్రగతి కార్యక్రమం నిలిచిందన్నారు. ప్రతి పల్లె అన్ని రంగాల్లో అభి వృద్ధిలో దూసుకుపోతుందన్నారు. సుస్థిర అభివృద్ధితో ప్రగతిని సాధిస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని, ఇంత అభివృద్ధికి కారణమైన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపు తున్నట్లు ఎంపీ నామ పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు

# బాలికల బతుకనిద్దామని, లింగ వివక్షను విడనాడాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాకర్ టి.శ్రీనివాస్ రావు.

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 11(విజయంన్యూస్):** బాలికలను బతుకనిద్దామని, లింగ వివక్షను విడనాడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టీ. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా న్యాయసేవాసదన్‌లో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పరిస్థితుల్లో మాత్రమే అబార్షన్‌కు అనుమతి ఉంటుంది తప్ప అబార్షన్ అనేది చట్ట విరుద్ధమన్నారు. గర్భస్థ శిశువు వల్ల తల్లి ప్రాణానికి హాని జరుగుతుందని, పుట్టబోయే శిశువుకు జన్యు సంబంధలోపాలు ఉన్నాయని నిర్ధారించుకున్నాక, అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేశాక మాత్రమే, అబార్షన్ మినహా మార్గం లేదను కుంటేనే అబార్షన్‌కు అనుమతి ఇస్తారని కలెక్టర్ వివరించారు. అక్రమంగా లింగనిర్ధారణ చేసి గౌరవ ప్రదమైన



మాట్లాడుతూ, భ్రూణ హత్యకు, మమూలు హత్యకు పెద్ద తేడా లేదని, గర్భస్థ శిశువును చంపడం మహాపాపమని అన్నారు. ఈ రోజుల్లో కూడా లింగ వివక్ష చూపడం తగదన్నారు. ఈజిప్ట్ లాంటి పురాతన రాజులు కూడా లింగ వివక్ష చూపిస్తే ప్రజలు దాన్ని తెలివిగా ఎదుర్కోన్నారని, రాజులను కూడా బురిడీ కొట్టించారని తెలిపారు. ఇప్పుడు స్కానింగ్ సెంటర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బిడ్డ దేవుని వరమని, ఆ వరాన్ని చిదిమేయడం పాపమన్నారు. కేవలం అక్రమ అబార్షన్ల వల్ల రోజుకు పది మంది భారతీయ మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడుపులో ఉన్న బిడ్డ ఆడా, మగా అని తెలుసుకోవాలన్న ఆతృత మానవ సహజమే అయినప్పటికీ, తెలుసుకున్న తరువాత పరిణామాలు వేరుగా ఉంటున్నాయన్నారు. కాబట్టి కడుపులో ఉన్న శిశువు ఆరోగ్యంగా ఉందా లేదా అనే విషయం మాత్రమే తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైద్య శాఖ సిబ్బందితో చట్టాన్ని ఉల్లంఘించమని ప్రతిజ్ఞ చేయించారు. అంతే కాకుండా సామాజిక స్పృహతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పలు మండలాల్లో ఇంకా లింగ వివక్ష వలన అక్రమ అబార్షన్లకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వద్ద ప్రతి గ్రామానికి సంబంధించిన సమాచారం ఉందని, దాని ప్రకారం టీంలు పని చేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ నేరమని, అలా చేసిన స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని ప్రత్యేక వృత్తిలో ఉండి కేసుల పాలు కాకుండా జాగ్రత్త పడాలని, సామాజిక స్పృహతో ఉండాలని డాక్టర్లకు పిలుపునిచ్చారు. అక్రమంగా లింగనిర్ధారణ చేసి, అబార్షన్లకు పాల్పడ్డ వ్యక్తులు తప్పించుకోలేరని, వారి పట్ల కఠినమైన చర్యలుంటాయిని కలెక్టర్ హెచ్చరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చేస్తున్నట్టు దృష్టికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. జాయింట్ టీంలు ఏర్పాటుచేసి, ఈ విషయంలో నిఘా పెట్టి ఉంచామని, ఏ సందర్భంలోనైనా చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడ్డారని మా దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వారంలో 4 నుండి 5 ఆకస్మిక తనిఖీలు చేస్తామని ఆనయ అన్నారు. సమాజంలో ఆడ, మగా అనే తేడాలు లేకుండా అందరూ శ్రమించి అభివృద్ధి చెందుతున్నారని, ఈ రోజుల్లో కూడా లింగ వివక్ష అవివేకమని తెలపారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రామారావు మాట్లాడుతూ, విద్యావంతులు కూడా లింగ నిర్ధారణ కోరడం అవివేకమని అన్నారు. అక్రమ సెంటర్ల పై నిఘా నేత్రం పెట్టాలని సూచించారు. జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టాన్ని ఉల్లంఘించే వైద్యుల పై నిర్ధారణ కేంద్రాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అవగాహనా కార్యక్రమంలో న్యాయమూర్తులు ఏ. ఆశారాణి, శాంతిసోని, పి. మౌనిక, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, వైద్యాధికారులు, న్యాయవాదులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూముల సర్వేలో పాల్గొన్న జడ్పిటిసి

**అశ్వాపురం, అక్టోబర్ 11,(విజన్ న్యూస్):** ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు ఆదేశాల మేరకు మల్లెల మడుగు గ్రామంలోని పోడు భూముల సర్వేలో జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, సర్పంచ్ కోడి కృష్ణవేణి పాల్గొన్నారు. 207 కంపార్ట్మెంట్ లో గత 30 సంవత్సరాలుగా పోడు రైతులు ఇబ్బంది పడుతున్నా పోడు భూముల సర్వేలను ఫారెస్ట్ అధికారులతో కలిసి మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ సి కమిటీ చైర్మన్ గుంపెనా శ్రీను, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపి రెడ్డి, కుంజ భాస్కర్, మల్లెలమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి బిందు, సర్వేయర్ రాజు, రైతులు, పద్దం భద్రయ్య, గుండు వెంకటమ్మ, బుల్లి సమయ్య, పాయం కామయ్య, గుంపేనా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

# ప్రపంచ బాలికల దినోత్సవం

**అశ్వాపురం, అక్టోబర్ 11, (విజయం న్యూస్):** బాలికలపై అత్యాచారాలను, అనర్ధాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవంను ప్రకటించింది. అందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని హై స్కూల్‌లో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో



బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యం, విద్య, వ్యక్తిగత పరిశుభ్రతులపై దృష్టి పెట్టి పౌష్టికాహారం తీసుకొని మంచి మార్గంలో లక్ష్యం సాధించాలని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారుచేయచ్చని, ఏవిధమైన ఇబ్బందులు ఎదురైనా 1098నం కి కాల్ చేయాలని ఆమె సూచించారు. అనంతరం బాలికలతో పోషణ ప్రతిజ్ఞ చేయించి హేండ్ వాష్ పై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు పద్మజా, సరోజ, పద్మావతి, ఛాయాదేవి అంగన్వాడీ టీచర్లు భారతి, అన్నపూర్ణ, మల్లికాంబ, కమల, రంగమ్మ, విజయ, రమాదేవి, సరళ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల ముందస్తు అరెస్టులు

**అశ్వాపురం, అక్టోబర్ 11,(విజయం న్యూస్):** వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 79 రోజులుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం



ముందు దీక్షలు చేస్తున్నారు. మంగళవారం రాష్ట్ర వీఆర్ఏల జేఏసీ పిలుపుమేరకు హైదరాబాద్‌లోని ఇంద్ర పార్క్‌లో రాష్ట్ర కమిటీ సమావేశానికి బయలుదేరుతున్న వీఆర్ఏలను ఎస్ఐ నాగుల్ మీరా ఆధ్వర్యంలో వీఆర్ఏలను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# భారత్ జోడో యాత్ర పోస్టర్స్ విడుదల

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 11 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం మంగళవారం కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర పోస్టర్లను ప్రారంభించారు రాహుల్ గాంధీ చేపట్టిన జోడు పాదయాత్ర తెలంగాణలో విజయవంతం చేయాలని టీపీసీసీ మెంబర్ శ్రీ రాయల నాగేశ్వరరావు ముద్రించిన భారత్ జోడో యాత్ర పోస్టర్లను విడుదల చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయెల్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాజా సత్యనారాయణ, బీరోలు మాజీ సర్పంచ్ రఘురాం రెడ్డి, బచ్చోడు కాంగ్రెస్ నాయకులు రమణ, కేశవపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు లింగయ్య, నరేష్, తిప్పారెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామ నాయకులు బ్రమ్మయ్య, కుక్కలతండా గ్రామ కాంగ్రెస్ నాయకులు భద్రు, మల్సూరు, రమేష్, రాములు, మధార్, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, నాగుల్ మీరా, అజ్మీర మోహన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోండి : ఎంపిడిఓ.

**కారేపల్లి అక్టోబర్11 (విజయం న్యూస్):** మండలంలోని దివ్యాంగులు సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకొని ధ్రువీకరణ పత్రాలు పొందాలని సింగరేణి మండల ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రధాన వైద్యశాలలో ఈనెల 12వ తేదీ నుండి డిసెంబర్ 27వ తేదీ



వరకు సదరన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆన్లైన్ పద్ధతిలో ముందస్తుగా నమోదు చేసుకొని అందరు సదరం ధ్రువీకరణ పత్రాలు పొందాలని కోరారు. అక్టోబర్ 12, 18, 26, నవంబర్ 1, 9, 15, 22, 29, డిసెంబర్ 6, 13, 20, 27 తేదీలలో ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఆయా తేదీలలో దివ్యాంగులు ఆన్లైన్ స్లాట్ బుక్ చేసుకుని సదరం ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. మండల పరిధిలోని పంచాయతీల సర్పంచులు ప్రజాప్రతినిధులు సామాజిక కార్యకర్తలు సదరం క్యాంప్ పై ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించి దివ్యాంగులకు సహకరించాలని కోరారు.

# పోడు భూముల సర్వేను పరిశీలించిన జడ్పీ సీఈఓ

**కారేపల్లి అక్టోబర్ 11 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూముల సర్వేలలో భాగంగా మంగళవారం సింగరేణి మండల పరిధిలోని బోటి తండ, ఈట్యాతండ, చీమలపాడు, జైత్రాంతండ గ్రామ



పంచాయతీలలో జరిగిన ఆర్.ఓ.ఎఫ్.ఆర్. (పోడుభూములు) సర్వేను సింగరేణి మండల ఆర్ ఓఎఫ్ఆర్ ప్రత్యేక అధికారి, ఖమ్మం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వివి అప్పారావు పరిశీలించారు. పోడు భూములు సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అర్హులు ఎవరు నష్టపోకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి రాజారావు, కార్యదర్శి యాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు లక్ష్యసాధనతో ముందుకెళ్లాలి

- ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు...
- జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం... ఎస్సై రమాదేవి

**బూర్గంపాడు అక్టోబర్ 11 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పినపాక పట్టి నగర్, మొరంపల్లి బంజర, సారపాక, కేజీబీవీ భద్రాచలం హై స్కూల్ లలో షీటీం ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రమాదేవి మాట్లాడుతూ.. జిల్లాలో మహిళలు హక్కులు ,రక్షణకు షీ టీం,ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు.

విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే, షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7901145721 కు లేదా డయాల్ 100కు కాల్ చేయాలన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్‌ల నిఘా ఉంచి అమ్మాయిలను, స్త్రీలను ఎవరు వేదించకుండా, ఒకవేళ ఎవరైనా వేదించినట్లైతే వారిని తక్షణమే పట్టుకొని వారికీ కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి,కేసు నమోదుచేసి వారి పై చర్యలు తీసు కుంటుం టామని అన్నారు. ప్రస్తుత ఉన్న రోజులో సెల్ఫోన్లో వినియోగం ఎక్కువైందని దానివల్ల మంచి కన్నా చెడు ఎక్కువ జరుగుతుందన్నారు. సోషల్ మీడియాకు అలవాటు పడి సమయం వృధా చేసుకోవద్దన్నారు. సెల్ఫోన్



వినియోగాన్ని తగ్గించి చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. అదేవిధంగా షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, గుడ్ టచ్, బాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్డ్ సెట్టింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, ప్రధానో పాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# హైదరాబాదులో వీఆర్ఏలపై లాఠీ ఛార్జ్‌ను ఖండించిన కూసుమంచి వీఆర్ఏలు

- సమ్మెకు సంఘీభావం తెలిపిన ఆశా వర్కర్లు

**(కూసుమంచి -విజయంన్యూస్):** 79వ రోజు మహిళా వీఆర్ఏలు తలపెట్టిన "మహిళా వీఆర్ఏల ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని



విఫలం చేయడానికి పోలీసులు వీఆర్ఏలను అర్ధరాత్రి నుంచే అరెస్టు చేసి ఠాణాలకు తరలించారు. అయినప్పటికీ వీఆర్ఏలు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా చేస్తున్న వీఆర్ఏల పై పోలీసులు లాఠీచార్జి చేయడానికి కూసుమంచి వీఆర్ఏలు ముకుమ్మడిగా ఖండించారు. 80 రోజులుగా సమ్మె చేస్తున్నా హామీలు నెరవేర్చకపోగా కనీసం దయ లేకుండా మహిళా వీఆర్ఏలని కూడా చూడకుండా లాఠీచార్జ్ చేయడం ఈడ్చుకెల్లడం ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దల అహంకారానికి నిదర్శనమని వారు విమర్శించారు. 80 రోజులుగా 23 వేల కుటుంబాలు పండుగలు పబ్బాలకు నోచుకోకుండా పస్తులు ఉంటే కనీసం ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఘోరమని వారు దుయ్యబట్టారు. మాలాంటి చిరు ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఇలా వ్యవహరించకూడదని అది ఎప్పటికైనా ప్రభుత్వానికి ముప్పేనని హెచ్చరించారు. ఇప్పటికైనా స్పందించి మా సమస్యల పట్ల సానుకూల



వైఖరిని ప్రదర్శించి మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. 79 వ రోజు కూసుమంచిలో సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు మండలంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ 80 రోజులుగా సమ్మె చేస్తున్న వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారా శ్రీనివాసరావు, రమేష్, అన్వర్, రవికుమార్, అనిల్ కుమార్ మరియు అందరు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు

# యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 11 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలం మంగళవారం బచ్చోడు గ్రామంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కార్యదర్శి మాగి రాకేష్, మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తి అయినప్పటికీ విద్యార్థులకు




యూనిఫారం, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో ఇంతవరకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు యూనిఫారమ్స్ అందించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఒక విద్యార్థికి కేవలం 6, 7 రూపాయలు మాత్రమే ఇవ్వడంతో విద్యార్థులకు భోజనం పెట్టుటలో వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటిది విధ్యార్థులకు పౌష్టికమైన ఆహారం ఎలా అందుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఇప్పటికైనా విద్యార్థులకు మిడ్డే మిల్స్ కి నిధులను ఎక్కువ కేటాయించి విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని అన్నారు విచ్చలవిడిగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు పెరిగిపోయి సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే ఆలోచనలు ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU) తిరుమలాయపాలెం మండల నాయకులు మాగి విజయ్, ఇరుగువిక్రమ్, గొర్రెపాటి లెనిన్, చుంచు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం



# ఆరేళ్లు గడిచిన అసంపూర్తిగానే..

- నత్తనడక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం

**ఏన్కూరు, అక్టోబర్ 11(విజయం న్యూస్):** గూడులేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణ పథకం లక్ష్యం నెరవేరకుండా పోతున్నది. ఆ రైలు గడిచిన ఇంకా అసంపూర్తిగానే ఇళ్ళ నిర్మానం దర్శనమిస్తున్నాయి. దీంతో పేదలు నిరాశ నిస్పృహలకు



గురవుతున్నారు. ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి ఆరేళ్ల క్రితం 40 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరయ్యాయి. అప్పటినుంచి ఇప్పటివరకు వీటిని నిర్మాణం పూర్తి కాలేదు. ఫ్లోరింగ్ పనులు విద్యుత్ సౌకర్యంతో పాటు డోర్లు ఇంకా ఏర్పాటు చేయలేదు. రోడ్ల నిర్మాణం చేపట్టలేదు. ప్రస్తుతం డబల్ బెడ్ రూమ్ ఎలా చుట్టు దట్టమైన పిచ్చి మొక్కలు ముళ్ళ చెట్లతో అల్లుకుపోయాయి. ఎల్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులు ఇంకా రాకపోవడం, నిర్మాణ సామాగ్రి రేట్లు పెరిగిపోవడం, తదితర కారణాల మూలంగా ఇళ్ళ నిర్మాణం మొత్తం నడకన సాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పేదల ఆశలు నిరాశలు గానే మిగిలిపోతున్నాయి. ఇది ఇలా ఉంటే రెవెన్యూ అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులు స్వీకరించారు. తిమ్మారావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలని కొనకంచి రామకృష్ణతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

# గవర్నమెంట్ ప్లీడర్‌గా గేటు కారేపల్లి నివాసి

- కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగిన అనంత నాగేశ్వరరావు.

**కారేపల్లి అక్టోబర్11 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ గా సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన పర్సా అనంత నాగేశ్వరరావు నియమితులయ్యారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఈ నెల 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జారీ చేసింది. ఒక మారుమూల గ్రామములో పర్సా గౌతమ్ రావు దుర్గాదేవి దంపతుల దొరల కుటుంబంలో జన్మించి, అతి పేదరిక జీవితం అనుభవించి చిన్ననాటి నుంచి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, పలువురి సహాయ సహకారాలతో కష్టపడి చదువుకుంటూ ,పార్ట్ టైం ఉద్యోగం చేసుకుంటూ ఉన్నత చదువులు చదివి నేడు ప్రభుత్వ న్యాయవాదిగా నియమించబడ్డాడు. ఆయన ప్రభుత్వ న్యాయవాదిగా మూడు సంవత్సరాల పాటు పని చేయనున్నారు. ఆయన నియామకం పట్ల గేటు కారేపల్లి గ్రామస్తులు, మండల ప్రజలు, మండల అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కలెక్టర్ ఆదేశాలతో పెద్ద చెరువు హద్దులు ఏర్పాటు

- భారీ బందోబస్తు మధ్య సర్వే పనులు.
- పట్టాలు ఇచ్చారు మా పరిస్థితి ఏంటి అంటూ రైతుల ఆవేదన.

**కారేపల్లి అక్టోబర్11 (విజయం న్యూస్):** గత122 రోజుల నుంచి చేపట్టిన నిరాహార దీక్షకు మంగళవారం ఫలితం వచ్చిందని సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పెద్ద చెరువు మత్స్యకారుల సంఘం సభ్యులు అన్నారు. కారేపల్లి పెద్ద చెరువు కు సంబంధించి సికం భూముల సరిహద్దు ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా



సర్వే అధికారి వి. రాము ఆధ్వర్యంలో చెరువు లోతట్టు భూమికి సంబంధించి సరిహద్దుల నిర్ణయం చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి పెద్ద చెరువుకు సంబంధించి 432 సర్వే నెంబర్ యందు గల 184 ఎకరాల భూమి రెవిన్యూ రికార్డులో కలదు. ఇట్టి శిఖం భూమి చుట్టుపక్కల గల కొంతమంది రైతులు ఆక్రమించుకొని చెరువు లోదొట్టు వరకు సేద్యం చేయించుకుంటున్నారు. కొంతమంది రైతులు పట్టా పాస్ పుస్తకాలు పొంది రైతుబంధు కూడా అనుభవిస్తున్నారు. ఈ విషయంపై మత్స్యశాఖ సంఘం వారు పలుమార్లు మండల రెవెన్యూ అధికారులకి, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో సంఘ సభ్యులు గత 122 రోజుల నుంచి చెరువులోదట్టు శిఖం భూమిలో టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేపట్టారు. ఒకానొక క్రమంలో శిఖం ఆక్రమదారులకు సొసైటీ సంఘ సభ్యులకు గొడవలైన సందర్భాలు ఉన్నాయి. కేసులు పెట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ స్పందించి నేడు జిల్లా సర్వే, ఐబి, ఆర్డిఓ, మండల రెవెన్యూ అధికారుల



సామన్యంతో సర్వే చేపట్టి హద్దురాలను వేయించడం జరిగింది. ఈ ఘటన వివాదాస్పదంగా మారి సరిహద్దు ఏర్పాటుపై గొడవలు జరగవచ్చు అనే క్రమంలో ఖమ్మం రూరల్ సబ్ డివిజన్కు చెందిన ఏసిపి బసవా రెడ్డి పర్యవేక్షణలో నలుగురు ఎస్సైలు తో పాటు 70 మందికి పైగా పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఈ శిఖం భూముల్లో వేరే సర్వే నెంబర్ కు సంబంధించి కొంతమంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు రెవిన్యూ శాఖ అధికారులు జారీ చేశారని రైతులు తెలుపుతున్నారు. అయితే వాంకుడోత్ సురేష్ అనే రైతు తన పట్టా భూమిలో సరిహద్దు స్తంభాలు వేయవద్దని సిబ్బందిని అడ్డుకున్నారు. అయితే పోలీసు, రెవెన్యూ అధికారులు సముదాయించి అక్కడి నుంచి పంపివేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం. రవీంద్రనాథ్, కారేపల్లి సిఐ అరీఫ అలి ఖాన్, ఎస్ఐ, పి. కుశకుమార్, ఏ. కిరణ్ కుమార్, జి.స్రవంతి రెడ్డి, ఎం.రవి కుమార్ పోలీస్ సిబ్బంది, ఎమ్మార్వో కె. రవికుమార్, మండల రెవెన్యూ సిబ్బంది. ఐబి డి ఈ. వెంకట్ నాయక్ ,మండల ఐ బి సిబ్బంది, జిల్లా సర్వే సిబ్బంది, కారేపల్లి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, జడ్పిటిసి వాంకుడోత్ జగన్,జిల్లా టిఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి. అనిఫ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మజీద్ భాష, అజ్మీర బిచ్చ నాయక్, కారేపల్లి పెద్ద చెరువు మత్స్యశాఖ సంఘ సభ్యులు తురక సాంబయ్య, చింతల సంపత్, తురక నారాయణ, గంగరబోయిన మురళి, గంగరబోయిన యాదగిరి, తురక రవి, తురక జనార్ధన్, బోళ్ల రామస్వామి, గంగరబోయిన జానకమ్మ, పోతు వెంకటేశ్వర్లు, తులసియా తండ గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామ దీపికలు సమావేశం

**కల్లూరు అక్టోబర్11 (విజయం -న్యూస్):** తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమం చైతన్య అభివృద్ధి కార్యక్రమాలను ఏ.పి.ఎం. ఎమ్.వెంకట రామారావు వివరించడం



జరిగింది.ఈ సమావేశములో సెర్ఫ్ డీఎంజీ. జనార్ధన్ సంస్థాగత నిర్మాణం గురించి వివరించారు.ఏపీజీవీబీ ఖాన్ ఖాన్ పేట బ్యాంక్ లింకేజ్ గురించి బ్యాంకు మేనేజర్ కొన్ని సూచనలు తెలియచేశారు.అర్హత కలిగిన ప్రతి గ్రూప్ కి బ్యాంకిలింకేజ్ పొందాల ని కోరారు.డి.ఎం.జి జనార్ధన్ గ్రామ దీపికలు చేయవలసిన పనులు,సమాఖ్యలలో పాటిం చవలసిన ఆర్థిక నియమాలు,ప్రవేశ రుసుము, పొదుపులు,ప్రత్యేక పోదుపులు, అప్పులు, చెల్లింపులు సి.ఐ.యాఫ్.నిర్వహణా,పుస్తక నిర్వహణ, బ్యాంకు లావదేవిలు,శాసనాత్మక ఆడిటు,ఆదాయ మార్గాలు మొదలగు అంశాలపై గ్రామ దీపికలకు అవగాహన కల్పించడం జరిగింది.సంస్థాగతగా నిర్మాణం ఆడిట్ గురించి స్వయం సహాయక సంఘాలు గ్రామ సమాఖ్యాలు గ్రేడింగ్ గురించి గ్రామస్థాయి పేదరిక నిర్మూలనా ప్రణాళిక,ఆన్లైన్ లో నమోదు గురించి తెలియజేశారు.బ్యాంక్ మేనేజర్ కే.రవికుమార్.ఫీల్డ్ ఆఫీసర్ రోహిణి, మాట్లాడాతూ...బ్యాంక్ లింకేజ్‌లో ప్రతి స్వయం సహాయ సంఘానికి అర్హతలను బట్టి బ్యాంకు లకు మైక్రో క్రెడిట్ ప్లాన్ బ్యాంక్‌కి సమర్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లులు వెంకటేశ్వర్లు, చింత శ్యామలాదేవి,కే.వెంకయ్య, రాధారుక్మి ణి,వాడపల్లి వెంకటరావమ్మ, ఎస్తేరు ఆనంద్ కుమారి,ఉషోదయ మండల సమాఖ్య అకౌంటెంట్ అపర్ణ, లక్ష్మి గ్రామ దీపికలుపాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను ఆర్థికంగా నష్టపరచటం సరికాదు

- ప్లేడే, పిహెచ్‌డిలపై ఆంక్షలు ఎత్తివేయాలి: సిఐటియు

**మణుగూరు రూరల్ అక్టోబర్ 11 (విజయం న్యూస్):** సింగరేణి యాజమాన్యం కార్మికులపై విధించిన ప్లేడే మరియు పి హెచ్ డి లపై ఆంక్షలు ఎత్తివేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం డిమాండ్ చేశారు. సోమవారం పీవీ కాలనీ సిఐటియు కార్యాలయంలో ఎం.వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పొదుపు పేరుతో కార్మికులను ఆర్థికంగా నష్టపరచడం మంచి పద్ధతి కాదన్నారు, కార్మికులను ఆర్థికంగా నష్టపరిచి యాజమాన్యం లాభాలు సాధించాలి అనుకోవడం పొరపాటు అన్నారు కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేసి ఉత్సాహంతో పని చేయించాలనీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా అనేక అక్రమాలు జరుగుతున్నాయని వాటిని నివారించాలన్నారు సంస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికులను ఆర్థికంగా నష్టపరిచే చర్యలను ఉపసంహరించు కోవాలన్నారు. ప్లేడే మరియు పీహెచ్డీలపై ఉన్నటువంటి ఆంక్షలు వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాచారపు లక్ష్మణరావు నందం ఈశ్వర్ రావు రామ్మూర్తి ప్రభాకర్ రావు విల్సన్ రాజు బుచ్చిరెడ్డి బిక్షపతి ముజఫర్ శ్రీను సుమన్ వినోద్ శివకుమార్ రాంబరోస్ పారుపల్లి తదితరులు పాల్గొన్నారు.

